కెమికల్ డిజాస్టర్ పై మాక్ డ్రిల్‌కు సన్నద్ధంగా ఉన్నాం

టేబుల్ టాప్ ఎక్సర్సైజ్‌లో వెల్లడించిన ఆర్.డి.ఓ సూర్యకళ

విశాలాంధ్ర - విజయనగరం : మైలాన్ లాబొరేటరీస్ వద్ద నిర్వహించనున్న కెమికల్ డిజాస్టర్ మాక్ డ్రిల్ కోసం సర్వం సిద్ధ చేసినట్లు మాక్ డ్రిల్ నోడల్ అధికారి మరియు ఆర్.డి.ఓ సూర్య కళ తెలిపారు. మాక్ డ్రిల్ పై డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ వర్మ, స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ డైరెక్టర్ కూర్మనాద్ వెబెక్స్ ద్వారా 17 జిల్లాల నోడల్ అధికారులతో మాట్లాడుతూ విధి విధానాల పై పలు సూచనలు చేసారు. జిల్లాల వారీగా మాక్ డ్రిల్ పై చేసిన ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా నుండి ఆర్.డి.ఓ మాట్లాడుతూ ఈ నెల 7 న మైలాన్ లాబొరేటరీస్ వద్ద అమ్మోనియా గ్యాస్ లీకేజ్ పై చోడమ్మ అగ్రహారం గ్రామం వద్ద మాక్ డ్రిల్ చేయనున్నామని, అక్కడి ప్రజలకు అవగాహన కలిగించుట కోసం బుధవారం అన్ని శాఖల అధికారులతో గ్రామం లో సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు. మల్టీ డిపార్టుమెంటు టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేసామని, మాక్ డ్రిల్ కోసం అవసరమగు సామాగ్రి, వాహనాలను ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. మాక్ డ్రిల్ కోసం ఆహారం, తాగు నీరు, టాయిలెట్స్ తదితర ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. చోడమ్మ అగ్రహారం నుండి 60 మందిని ఖాళీ చేయించడానికి ఏర్పాటు చేసామని, బాధితులకు ట్రీట్మెంట్ కోసం దగ్గరలో నున్న ఆసుపత్రిని గుర్తించడం జరిగిందని వివ రించారు. రెడ్ క్రాస్ సొసైటీ, స్వచ్చంద సంస్థలు, ఆపదమిత్ర వాలం టీర్లను, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా బృందాలను మాక్ డ్రిల్ లో పాల్గొనేలా చేస్తున్నామని తెలిపారు. ఈ వెబెక్స్ లో డి.ఆర్.ఓ అనిత, పిసి బి ఈ ఈ సరిత, చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ, డిఎంహెచ్ఓ డా.భాస్కరరావు, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మైనర్‌లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఎస్ఐ దామోదర రావు

విశాలాంధ్ర - గరివిడి : పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ యల్.దామోదరరావు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గరివిడి మెయిన్ రోడ్ లో వివిధ జంక్షన్ ల వద్ద వాహనాలు తనికీలు నిర్వ హించి మైనర్‌లనుహెల్మెట్ లేని వారిని రికార్డ్ లు సరిగా లేని వారినీ ఆపి మైనర్ డ్రైవ్ చెయ్యడం వల్ల వచ్చే.. ఇబ్బందులు రికార్డులు సరిగా లేకుండా వుంటే వచ్చే ఇబ్బందులు గురుంచివాహన దారులకు అవగాహన కల్పించారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - గుర్ల : బాల్య వివాహాలను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటీసి సభ్యులు శీర అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశం భవనంలో ఐసిడిఎస్ పిఓ ఆరుద్ర ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలన, బాల్య వివాహాలు నిరోధక కమిటీ ఏర్పాటుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్నూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ అవగాహన లేని కారణంగా కొంతమంది తల్లి దండ్రులు ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నారని. దీనివల్ల ఆడపిల్లలు మానసికంగా అనారోగ్యాలు బారిన పడుతున్నారని, ఎంతో మంది జీవితాలు నాశనం అవుతున్నాయిఅన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు , బాల్య వివాహాలు చేస్తే పడే శిక్షలపై మండల స్థాయి కమిటీ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పిఓ ఆరుద్ర మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక మండల స్థాయి కమిటీలో తాసిల్దారు, ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉంటారని. తెలిపారు గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ చైర్మన్ గా 9 మందితో కూడిన కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, తాసిల్దార్ రమాదేవి, ఏపీవో నారాయణరావు, సూపర్వైజర్ శకుంతల, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, పాల్గొన్నారు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎస్టీ సెల్ సేవలు విస్తృతం చేయాలి

మాతృభూమి సేవ సంఘం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్టీ సెల్ సేవలు విస్తృతం చేయాలని మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఐ.గోపాలరావు అన్నారు మంగళవారం ఎస్టి కమిషన్ చైర్మన్ డి వి జీ శంకర్రావుని కలిసి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్టీ సెల్ సేవలు విస్తృతం చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తున్న గిరిజనులకు ఎక్కడ ఏటువంటి సేవలు అందుతాయో తెలియక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం అవసరమైనప్పుడు ఎవరిని సంప్రదించాలో తెలియక దళారుల చేతిలో మోసపోతున్న సందర్భాలు అనేకం మా దృష్టికి వచ్చాయని తెలిపారు. గిరిజన గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక స్థాయిలోనే పిహెచ్సిసి స్థాయి నుండి రక్త హీసంత లేకుండా ఎటువంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజీ శంకర్రావు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం అనేక సేవలు గిరిజనులకు ఏర్పాటు చేయడం జరిగిందని కొన్నిచోట్ల ఎస్టీ సెల్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. హాస్పిటల్ కి వెళ్తున్న గిరిజన రోగులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - చీపురుపల్లి : రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లిలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకును ఆయన మంగళవారం ప్రారంభించారు. అరవిందో ఫార్మా ఫౌండేషన్ సమకూర్చిన రూ.90 లక్షలు సిఎస్ఆర్ నిధులతో ఈ బ్లడ్‌బ్యాంకును నిర్మించారు. అవసరమైన పరికరాలను కూడా అందజేశారు. సామాజిక బాధ్యత నిధులతో బ్లడ్‌బ్యాంకును నిర్మించిన అరబిందోను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అరబిందో చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ బ్లడ్ బ్యాంకు వల్ల ఏడాదికి సుమారు 3వేల మందికి సకాలంలో రక్తాన్ని అందించి ప్రాణాలు నిలిపేందుకు ఆస్కారం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ గౌరీశంకర్, ఆర్‌డిఓ బి.శాంతి, జెడ్‌పిటిసి వలిరెడ్డి శిరీష, ఆసపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ నాయక్, అరబిందో ఫార్మా ఫౌండేషన్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.నిత్యానందరెడ్డి, డైరెక్టర్ పి.శరత్ చంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు కెఆర్‌డి ప్రసాద్, కార్యదర్శి కె.సత్యం, మేనేజింగ్ కమిటీ సభ్యులు బివి గోవిందరాజులు, రెడ్డి రమణ, సర్పంచ్ ఎం.సుధారాణి తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

48వ డివిజన్లో ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : శంఖారావం - బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయనగరం పట్టణం 48వ డివిజన్‌లో గాజులరేగ ముత్యాల మ్మపేట, బూడి వీధి, రాజ వీధి, గొల్ల వీధి, శాలి వీధి, అగురు వీధి, పడాల వీధి, మంగలి వీధి, దిగువ వీధి మొదలగు ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలందరికి తెలియజేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే వారిపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు రాజకీయాలు చేయడం తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమి లేదన్నారు. పరిపాలన చేతకాని అసమర్ధ ముఖ్యమంత్రి వలన రాష్ట్రం అప్పులపాలై ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేక పోతున్నారని, చివరకు రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన ప్రభుత్వమని విమర్శించారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాభివృద్ధి ద్వారా సంపద సృష్టించి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తారని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, అందుచేత మీరందరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బలిజపేట : మండలకేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో 660 మంది ఇళ్ళ పట్టాదారులకు శాశ్వత హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలను ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేసారు. సోమవారం తహశీల్దార్ జివి జనార్ధనరావు ఆధ్వర్యంలో 709 మంది ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు వారి ఇంటి స్థలంపై శాశ్వత హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలను ఎమ్మెల్యే అందజేసారు. ఈకార్యక్రమంలో లబ్ధిదారుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర పేద ప్రజల ఆత్మవిశ్వాసాన్ని, గౌరవాన్ని పెంపొందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఆయన పరిపాలనలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా నేడు వారు ఆర్థికంగా ఉన్నత పరిస్థితికి చేరుకునేందుకు దోహదం చేశాయని అలానే నేడు మహిళలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తూ వాళ్లకి ఇంటి స్థలంతో పాటు ఇళ్లను మంజూరు చేయడమే కాకుండా వారికి ఇచ్చిన ఇంటి స్థలపై శాశ్వత హక్కు కల్పిస్తూ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ ఫీజులు భరించి వారికి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించా పట్టాలను సైతం అందజేయడం జరుగుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి అలజంగి రవి కుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీలు బెవర హేమలత, వెలిది సాయిరాం, మాజీజెడ్పీటీసీ పాలురు నారాయణరావు, స్థానిక సర్పంచ్ బందారు రాగలత, డిటి రత్నకుమారి, రెవిన్యూ అధికారులు, మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, ఏఎంసి డైరెక్టర్లు, ఇల్ల లబ్ధి దారులు, వాలంటీర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సత్య కళాశాలలో ఉద్యోగ నైపుణ్యాలపై మూడు రోజుల వర్క్ షాప్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం ఉద్యోగ నైపుణ్యాల పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశి భూషణ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌ను మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూం, నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ వర్క్ షాప్‌లో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినులు కు నాంది ఫౌండేషన్ ట్రైనర్స్ కె. గౌతమ్ శంకర్, పి.వేణు గోపాల్ మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి రోజు బాడీ లాంగ్వేజ్, ప్రొఫెషనల్ గ్రూమింగ్, గోల్ సెట్టింగ్ ల పై శిక్షణ ఇచ్చారు. శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలను పెంచుకొనపోతే ఈ పోటీ ప్రపంచంలో మంచి అవకాశాలను అందిపుచ్చు కొలేమని, కనుక నైపుణ్యాలను పెంపొందించు కొనేందుకు ఇటువంటి క్లాస్‌లు ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం.ఉదయ్ కిరణ్, ఆంగ్ల అధ్యాపకులు కె. పుష్పలత పాల్గొన్నారు.

30 కుటుంబాలు జనసేనలో చేరిక

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలో జనసేన పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, మండల నాయకులు ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజకవర్గం నాయకులు లోకం ప్రసాద్ సమక్షంలో గూడెపు వలస గ్రామం నుంచి 30 కుటుంబాలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. గూడెపువలస 8వ వార్డ్ మెంబెర్ వై.రాజు తో పాటు 30 కుటుంబాలు జనసేన పార్టీలో కలిసినట్టు వారు తెలిపారు. నిజాయతీ పరుడైన జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ విధానాలు, సిద్ధాంతాలు నచ్చి వారు జనసేనలో కలుస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొల్లు త్రినాద్, శ్రీనివాస్, పెద్ది వెంకటసాయి, వెంకటేష్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు వేయాలి.....తాగునీరు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - బెలగాం : తమ గ్రామాలకు పక్కా రహదారుల నిర్మాణ చేయాలని, త్రాగటానికి సురక్షితమైన తాగునీరు అందించాలని కొమరాడ మండలం రెబ్బ, వనదార గిరిజన గ్రామాలకు చెందిన యువకులు కోరారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్ తో కలసి పార్వతీపురం ఐటిడిఎ పిఓ విష్ణుచరణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సరైన రోడ్లు లేక నానా అవస్థలు పడుతున్నామని, కనీసం త్రాగటానికి సురక్షితమైన త్రాగునీరు లేదని వాపోయారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యువకులు మల్లేసు, సూరీ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాపుశీలలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం శ్రీ సాయిరాం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు 5వ రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా గ్రామ సర్పంచ్ పోలమ్మ, స్కూల్ హెడ్ సహాయంతో మొక్కలు నాటారు. తరగతి గదిలో పిల్లలకు మొక్కలను సంరక్షించడం వలన జరిగే లాభాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివరించారు. ఆ తరువాత గ్రామ ప్రజలను కూడా ఈ విషయంలో చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రతినిధి పెంట అప్పారావు, ప్రిన్సిపాల్ జి.శ్రీధర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారులు డి.దేవి, తిరుపతిరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం మన సంస్కృతి

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రకృతి వ్యవసాయం మన సంస్కృతని రాష్ట్ర గ్రంధాలయ సంఘం అధ్యక్షులు కె చంద్ర శేఖర్ కల్కూర అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం పార్వతీపురం శాఖ పాఠ్యాంశాలలో ప్రకృతి వ్యవసాయం - ప్రాధాన్యత అనేఅంశంపై వాసవి కళాశాలలో మంగళ వారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంద్ర శేఖర్ కల్కూర మాట్లాడుతూ దేశానికి వెన్నెముక వ్యవసాయం అన్నారు. రైతు ప్రతీ ఒక్కరికీ తిండి పెడుతున్నారని, సమాజంలో వారిదే కీలక స్థానం అన్నారు. ఆరోగ్యం కాపాడుకోవాలని, ఇందుకు జీవన శైలి మార్పుతో పాటు ప్రకృతి సిద్ధంగా పండించిన పంటలు అవసరమని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంతో భూమాతను కాపాడటమే కాకుండా సమస్త జీవకోటిని రక్షించుకోగలమని పేర్కొన్నారు. యువత వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని కోరారు. పాడి పంట సమాజానికి అవసరమని చెప్పారు. విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని, అది అలవాటు కావాలని ఆయన సూచించారు. పుస్తక పఠనంతో మేధస్సు పెరుగుతుందని, మంచి స్నేహితునిలా అండగా ఉంటుందని అన్నారు. విశ్రాంత ఐఏ ఎస్ అధికారి దిట్టకవి చక్రపాణి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రకృతి వ్యవసాయంపై గొప్ప సేవలు అందించారన్నారు. ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవాలనే జిజ్ఞాస విద్యార్థులకు ఉండాలని కోరారు.వార్తా పత్రికలు చదవాల్సిన అవసరం ఉందని, గొప్ప స్థాయికి చేరుటకు ఆలోచించాలని సూచించారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా ఎం విజి కృష్ణాజి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, గ్రంధాలయ సంఘం ప్రధాన కార్యదర్శి టి శివ కేశవ రావు, ఉపాధ్యక్షులు డా డి పారి నాయుడు, వాసవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పివికె.మనికుమార్, గ్రంధాలయ సంఘం జిల్లా కార్యదర్శి నల్లా బాలకృష్ణారావు, ఉపాధ్యక్షులు బడే సత్యనారాయణ, కన్సల్టెంట్ తుంబలి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సు సర్వీసులు : డిపిటిఓ సుధాకర్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఈనెల 8, 9 తేదీలలో ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నుంచి గుంప గ్రామానికి, సాలూరు నుంచి పారమ్మ కొండకు, పాలకొండ రాజం, చీపురుపల్లి, రామతీర్థం పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపడం జరుగుతుందన్నారు. గుంప గ్రామానికి 20 రూపాయల చార్జీతో ఏడు బస్సు సర్వీసులు, సాలూరు నుంచి పారమ్మ కొండకు 20 రూపాయలు చార్జీతో 25 బస్సు సర్వీసులు, పాలకొండ నుంచి రాజాం చీపురుపల్లి కి 30 రూపాయల చార్జీతో ఆరు బస్సు సర్వీసులు, పాలకొండ నుంచి చీపురుపల్లి రామ తీర్థాలకు 30 రూపాయల చార్జీతో 14 బస్సు సర్వీసులు నడపడం జరుగుతుందన్నారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మన్యము జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు సూచనలు మేరకు సీతానగరం మండల బిజెపి అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో పార్వతీపురం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ సొండి సంజీవి మాస్టారు మంగళవారం సీతానగరం మండలంలోని అంటి పేట, లచ్చయ్యపేట గ్రామాలు పర్యటన చేసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అమలు చేస్తున్న ఉచిత బియ్యం, ఆయుష్మాన్ భవ, మాతృ వందన స్కీం, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, విశ్వకర్మ యోజన, ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొదలగు ఎన్నో పథకాల గురించి వివరిస్తూ, పథకాల పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

ప్రజలకు పోలీసులు రక్షణ... పోలీసులకు ప్రభుత్వం రక్షణ

విశాలాంధ్ర - కురుపాం : సమాజంలో లా అండ్ ఆర్డర్ కాపాడుతూ అవిశ్రాంత సేవలు అందిస్తు ప్రజలు కు పోలీసులు రక్షణగా ఉంటే పోలీసులు సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్నారని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు.మంగళవారం జియ్యమ్మవలస మండలం చినమేరంగి, కురుపాం పోలీసు స్టేషన్ నూతన భవనాలు ను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు తో కలిసి ప్రారంభించారు.ఒక్కో పోలీసు స్టేషన్ నిర్మాణానికి రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు ఖర్చు చేసి సౌకర్యవంతంగా పోలీసు స్టేషన్ భవనాలు నిర్మించామని అన్నారు.అధునాతన సౌకర్యాలు తో కూడిన భవనాలతో విలువైన పోలీసు సేవలు అందించే అవకాశం ఉందని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా ప్రజలు కు రక్షణ, విశేష సేవలు అందించే గలిగామని అన్నారు. అంతరరాష్ట్ర గంజాయి రవాణా నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని, అధికారులు ఇప్పటికే పలుచోట్ల భారీ సంఖ్యలో మాదకద్రవ్యాలు పట్టివేత, కేసులు నమోదు చేశారని అన్నారు.విశాఖ రేంజ్ ఐజీ విశాల్ గున్ని, ఎస్పీ విక్రాంత పాటిల్, డిఎస్పీ కృష్ణారావు, సిఐ సత్యనారాయణ, ఎస్ఐ షణ్ముఖ రావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై టీడీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మక ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై టిడిపి-జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయచంద్ర నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని 9వ వార్డులో గల విజయరామరాజు కాలనీ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోపై వివరించారు. ఈ సందర్భంగా విజయ చంద్ర మాట్లాడుతూ టిడిపి - జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలను అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పన జరుగు తుందన్నారు. మీరంతా నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు. జనసేన నాయకులు రెడ్డి కరుణ అలాగే నాయకులు కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శిమజ్జి వెంకటేష్, సీనియర్ నాయకులు పోలా సత్యనారాయణ, కోలా మధుసూదనరావు, పాలకొండ రాజశేఖర్, టిడిపి కౌన్సిల్ సభ్యులు కోలా. శ్రీనివాసరావు, వార్డు ఇన్చార్జి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ బొంగు భాస్కరరావు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని రంగమ్మపేట తాజా మాజీ సర్పంచ్ బొంగు భాస్కరరావు మంగళవారంనాడు టిడిపి అభ్యర్థి బోనెల విజయచంద్ర సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. ఆయనకు టీడీపీ అభ్యర్థి విజయచంద్ర పార్టీకండువా వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈసందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సీతానగరం,పార్వతీపురం మండల తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నేడు బుదవారం సాయంత్రం రంగంపేటగ్రామంలో బాబు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని టిడిపి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, బూతు ఇంచార్జిలు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర - సీతంపేట : నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. మంగళవారం పాలకొండ డిఎస్పీ, సీఐ, ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తు బైండోవర్ కేసులు నమోదు చేయాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక కవాతు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవి కృష్ణారావు, సీఐ చంద్రమౌళి, ఎస్ఐలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు బొద్దాంలో నూతన సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బొద్దాం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం ప్రారంభోత్సవం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరు జగ్గు బాబు తెలిపారు.బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు శృంగవరపుకోట శాసన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ ప్రారంభోత్సవం చేయటం జరుగుతుందని. కావున మండల పెద్దలు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఎంపీపీ జడ్పీటీసీలు సర్పంచ్లు ఎంపీటీసీలు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గ్రామాలలో రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : సచివాలయ కన్వర్జెన్సీ సమావేశంలో ఎంపీడీవో జగదీష్ కుమార్.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గిరిజన గ్రామాలలో చిన్నారుల్లో రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో జి.జగదీష్ కుమార్ అన్నారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురం మండలం డుమ్మంగి, కుక్కిడి గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన కన్వర్జెన్సీ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ కార్యదర్శులు రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాలలో చిన్నారుల్లో రక్తహీనత, ఎనీమియా వ్యాధి లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి మండలంలోని మండల శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అలాగే స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వారికి నిర్దేశించిన గ్రామాలకు వెళ్లి 0-1 సంవత్సరాల లోపు చిన్నారులను దత్తత తీసుకొని వారి బాగోగులను చూడాలని అన్నారు. అలాగే తాడికొండ, రేగిడి, దుడ్డుకల్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా తక్షణమే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వైద్యం అందించాలని కోరారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు తగు సూచనలు సలహాలు అందించి సుఖప్రసవాలు అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు వైద్య సిబ్బంది, భద్రగిరి ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో మహాశివరాత్రికి ప్రత్యేక కార్యక్రమాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మహా శివరాత్రికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామింగ్ అధికారి జే శ్యామ్ సుందరం తెలిపారు. మంగళవారం వీటికి సంబంధించిన ఫ్లెక్సీలను తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం, మన్యం జిల్లాలలో మహాశివరాత్రికి టీటీడీ, విశ్వ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా జామి మండలం కొత్త భీమసింగు వద్ద ఉన్న శివాలయంలో, పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న నవిరి కాలనీలో ఉన్న శివాలయం వద్ద ప్రత్యేక పూజలు తో పాటు రాత్రి 7 గంటలకు హరికథా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులంతా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి ఎస్ కార్యవర్గ సభ్యులు దేవకి నందన్, ఆలయ అర్చకులు పివి నరసింహాచార్యులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు బియ్యం పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు మరియు కె.ఆర్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.కాంతారావు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం నియోజక వర్గం పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు సుమారు 600 మందికి ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ బి కాంతారావు యాదవ్ మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నా కష్టాన్ని గుర్తించి నాకు పిలిచి రాష్ట్ర ఆహార కమిషన్ మెంబర్ గా నియామకం చేయడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తిగా తీసుకొని నేను ఈరోజు కె.ఆర్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి విజయనగరం నియోజకవర్గ కేంద్రంగా గత ఎనిమిది నెలలుగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరి గిందన్నారు. పారిశుధ్య కార్మికులకు ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం వారి సేవలకు గౌరవం పెంచేలా ఉండాలని ఈ కార్య క్రమం చేయడం జరుగుతుందన్నారు. కరోనా కష్ట కాలంలో రాష్ట్రంలో పారిశుధ్య కార్మికులు సేవలు ఎంత విలువైనవో మనం దరికీ తెలుసని. అందుకే పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ వారందరికీ ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం చేయాలని నిర్ణయించు కున్నా మన్నారు. మా సంస్థ తరఫున గతంలో చూసుకుంటే అన్ని రంగాల వారికి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అన్ని రకాల సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నామని. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు పెద్ద మొత్తంలో చేయడం జరుగు తుందన్నారు. విజయనగరం నియోజకవర్గ నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా పార్టీ తరఫున పోటీ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు నియోజకవర్గంగా నేను చేస్తున్నటువంటి సహాయ సహకారాలు ముఖ్యమంత్రి గుర్తించి నాకు ఎక్కడి నుంచి టికెట్ ఇచ్చినట్లయితే మీ అందరి ఆశీర్వాదం కావాలని మనస్ఫూర్తిగా కోరు కుంటు న్నాను. ఈ కార్యక్రమంలో చైర్మన్ సతీమణి కల్పనా నాయుడు మాట్లా డుతూ విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేస్తూ విద్యా ర్థులకు కావలసిన సహాయ సహ కారాలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పేద ప్రజల పట్ల ప్రేమ ఆప్యాయతలు కనపరుస్తూ ఈరోజు ఈ స్థాయికి కాంతారావు ఎదగడం ఆయన నా భర్తగా ఉండడం నేను చేసుకున్న అదృష్టం అన్నారు ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని నా భర్త కి ఆయన చేస్తే ప్రతి కార్యక్రమంలో నేను పూర్తి సహకారం అంది స్తానని మీ అందరి సమక్షంలో తెలుపుతున్నామన్నారు. ముద్దాడ మధు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్నారు. పెద్దలు దాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నటు వంటి సంస్థ చైర్మన్ కాంతారావుకి ముందుగా ధన్య వాదాలు తెలియ జేయడం జరుగు తుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి విద్యా ర్థులకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకి అన్ని రంగాల వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తు న్నటు వంటి ఈ సంస్థ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని నా సహాయ సహ కారాలు నా తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందన్నారు ఈ కార్య క్రమంలో యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సూకరాజు, నాలుగో వార్డ్ కార్పొరేటర్ వజ్రపు శ్రీను, ఎనిమిదవ వార్డు కార్పొరేటర్ దూదాసు వేణు, యా త కార్పొరేషన్ డైరెక్టర్ అప్పల రాజు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొంచాడ రామకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఎస్ రంగరాజు, జె కామేష్ సంస్థ సభ్యులు బి కిరణ్ కుమార్, మేడూరి నవీన్ దాస్, కర్నేటి సాయి కృష్ణ తదితరులున్నారు.

8, 9 తేదీల్లో శ్రీ అభయాంజనేయ తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వావిలపాడు శివారు సంజీవి మెట్ట గ్రామంలో ఈనెల 8,9 తేదీలలో శ్రీ అభి ఆంజనేయ స్వామి తీర్థం మహోత్సవ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్ద గండి పాత్రుడు నాయుడు గ్రామ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. 8న శుక్రవారం ఆలయ అర్చకులు చిట్టావ ర్జుల సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 6గంటల నుండి స్వామివారికి దీప ధూప నైవేద్యములు, రుద్రాభిషేకంలు జరిపిం చబడును. అలాగే 9న శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఎడ్ల పరుగు ప్రదర్శన, రాత్రి 8 గంటల నుండి జె ఎన్ ఏ,ఈవెంట్ విశాఖపట్నం వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించబడినని తెలిపారు. ఈ తీర్థమహోత్సవం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు, శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, విజయనగరం డిసిసిబి చైర్మన్ వి.వి చిన రామనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని కమిటీ యూత్ సభ్యులు తెలిపారు.

డ్రైవరు ఏ.కె.రావు సేవలు అభినందనీయం

పదవీ విరమణ సభలో ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆర్టీసీలో 34 సంవత్సరాల నుండి డ్రైవరుగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఏ.కె.రావు సేవలు అభినందనీయమని డిపో డిపో మేనేజర్ కె.రమేష్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో డ్రైవర్ ఏ.కె.రావు పదవీ విరమణ సందర్భంగా మంగళవారం సన్మాన సభ ఏర్పాటు చేసి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా డీఎం రమేష్, పలువురు సిబ్బంది మాటా్లడుతూ డ్రైవర్ ఏకే రావు సంస్థకు, ప్రయాణీకులకు చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ సూపరింటెండెంట్ వెంకటరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ఆనందరావు సెక్యూరిటీ, గ్యారేజ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు న్యాయం జరగాలంటే మద్దతు ధరకు చట్టం చేయాలి

విశాలాంధ్ర - బెలగాం : సిపిఎం పార్టీ పార్వతీపురం మండల కమిటీ ఆధ్వర్యంలో గోడలపై పోస్టల్ అంటిస్తూ తాళ్లబురిడి, అడ్డాపుశిల బంటువానివలస గ్రామాల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బంటు దాసు, సంతోష్, శంకర్రావు, శివున్నాయుడు, నాగభూషణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రైతాంగ సమస్యలపై అధ్యయనం చేసి రైతుకు న్యాయం జరగాలంటే మద్దతు ధరకు చట్టం చేయాలని, కేంద్రానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిందని ఆ సిఫార్సులను బిజెపి తుంగలో తొక్కిందని, రైతాంగం ఢిల్లీ సరిహద్దుల్లో వ్యవసాయ సంస్కరణల వల్ల నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని పోరాడుతుంటే వాటిని పట్టించుకోని మోడీ ఓట్ల జిమ్మిక్కులు చేస్తూ, స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించిందని తెలిపారు. బిజెపికి, ప్రధాని నరేంద్ర మోడీకి చిత్తశుద్ధి ఉంటే స్వామినాథం చేసినటువంటి సిఫార్సులను దేశంలో ఇప్పటికైనా అమలు చేయాలని, బిజెపి వెనుక వెంపర్లాడుతున్న జనసేన, టిడిపి, వైయస్సార్సీపి పార్టీలను వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ వారి మోసాన్ని అర్థం చేసుకుని, ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రైతాంగ హక్కుల కోసం జరుగుతున్నటువంటి పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని, స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసే వరకు రైతులు, ప్రజలను కలుపుకొని ఆందోళన ముందుకు తీసుకు వెళ్తామని రైతాంగమంతా సిద్ధపడాలని కోరారు.

గో మాంసం అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర - గంట్యాడ : సర్వ దేవతామయి గోమాతలను చంపి అమ్ముతున్న వారి పై కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జీవ బందు లోగిశ రామకృష్ణ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం గంట్యాడ మండల తహ సీల్దార్ పి. నీల కంటేశ్వర రెడ్డి, మరియు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం పరిపాలన అధికారి బి.రాములమ్మ లకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లోగిశ రామ కృష్ణ మాట్లాడుతూ గంట్యాడ మండలంలో వసంత, చంద్రంపేట, సిరిపురం, పెదవే మలి, రామ వరం, పెంటశ్రీరాంపురం, బుడతనాపల్లి, కొండ తామరపల్లి, గ్రామాల్లోని, ముఖ్యంగా ఎస్సి ఎస్టీ విధుల్లో ఇంటి ఇంటికి గో మాంసాన్ని అరకేజి, కేజీ, రెండు కేజీలు ప్యాకెట్టులలో పెట్టి అమ్ముతున్నారని, జంతుసంక్షేమ కమిటీ సభ్యుడు అయినా గ్రామ రెవిన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు కసాయి వారితో కుమ్మకై వారు ఇచ్చే లంచాలకు, మాంసానికి అలవాటు పడి వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండల జంతు సంక్షేమ కమిటీ అధ్యక్షులుగా తహసీల్దార్, ఉపాధ్యక్షులుగా మండల అభివృద్ధి అధికారి ఉన్నందున వీరిపై చర్యలు తీసుకోవాలని కిందస్థాయి సిబ్బందిని ఆదేశించాలని, గ్రామాల్లో దండోరా వేయించి గోమాంసం అమ్మకుండా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాక పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయ్యాలని తీసుకున్న చర్యలు వివరాలు మాకు తెలియజేయాలని కోరామన్నారు. దీనికి స్పందించిన తహసీల్దార్, పరిపాలన అధికారి తప్పకుండా చర్యలు తీసుకుంటామని చట్టాలు అమలు జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చోళ్ళ రాజకుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేదారిశెట్టి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పాడ పైడితల్లి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దు మనోహర్, నడిపేనా సత్యవతి, గార పవన్ కుమార్, సిమ్మల అప్పలరాజు, బుసరి నారాయణరావు, చోళ్ళ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

7వ మంగళవారం కూడా అధిక సంఖ్యలో భక్తులు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో శంబం గ్రామంలో పంచాయతీలో వేంచేసి యున్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం 7వ మంగళవారం కూడా భక్తులు అత్యధికంగా విచ్చేసిరి. భక్తులు ముందుగా గోముకి నదిలో స్నాన మాచరించి శ్రీ అమ్మవారికి పసుపు కుంకుమ వగైరా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, క్యూ లైన్లు లో తగు ఏర్పాట్లు చేసిరి. క్యూలైన్లో భక్తులకు మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేసిరి. ఎప్పటిలాగే వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీ వి.వి. సూర్యనారాయణ తగు ఏర్పాట్లు చేశారు.

భక్తులకు ఆకట్టుకున్న ప్రవచనాలు : శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా నైమిశారణ్య పీఠాధిపతులు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారిచే శ్రీ దేవి భాగవతం గూర్చి ప్రవచనాలు చెప్పడం జరిగినది. భక్తులకు సదరు ప్రవచనాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇలాంటి ప్రవచనాలు ఏర్పాటు చేయడం వల్ల భక్తులు చాలా ఆనంద వ్యక్తం చేసిరి. ముందుగా బ్రహ్మశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి కి పూర్ణ కలశం తో స్వాగతం పలుకుతూ శ్రీ పోలమాంబ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ శ్రీ పూడి దాలినాయుడు, ఉపసర్పంచ్ అల్లు వెంకటరమణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా తరలిపోతున్న వృక్ష సంపద..చూసి చూడనట్టుగా అటవీశాఖ అధికారులు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరకముడిదాం మండలంలో వృక్ష సంపద (కలప) ఇష్టారాజ్యంగా తరలి పోతున్న సంబంధిత అటవీశాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజల నుండి తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు బహిరంగంగానే ట్రాక్టర్ పై వెళ్లిన టేకు దొంగలకు ఎటువంటి త్రాలు కట్టకుండా వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ట్రాక్టర్ వెనకవైపు నుంచి వచ్చిన వాహనాలపై టేకు దుంగలు జారిపడితే జరిగిన ప్రమాదం ఎలా ఉంటుందో ఊహించండి. నరకి కలప తరలించే ముందు రెవెన్యూ అధికారులు నుండి కటింగ్ ఆర్డర్ అనుమతి తప్పనిసరి. చాలామంది వ్యాపారులు కటింగ్ ఆర్డర్లు లేకుండానే రాత్రి పగలు తేడా లేకుండా కలప తరలిస్తున్న అటవీశాఖ చూసి చూడనట్లుగా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ఒకవేళ రెవిన్యూ అధికారుల నుండి అనుమతిలను వ్యాపారులు తీసుకున్న 50 చెట్లకు బదులు 100 చెట్లు నరికి ఆక్రమణంగా తరలించి వేలాది రూపాయల సంపాదిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా బైరిపురం బిల్లలవలస, కొర్లం, గర్భం, బుధ రాయివలస, బాడాం, గోపన్న వలస ఉత్తరావల్లి, ప్రాంతాలలో జరుగుతున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా కొంతమంది వ్యాపారులు గుట్టు చప్పుడు లేకుండా రహస్య ప్రాంతాల్లో విలువైన కలప అధిక ధరవచ్చినంతవరకూ ఉంచుకున్నట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారం అంతా అటవీశాఖ అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ప్రజల నుండి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చేసి అక్రమ కలప రవాణాపై తగు చర్యలు తీసుకుంటారని ముక్తాకంఠంగా మండల ప్రజానీకం కోరుతున్నారు.

నేటి నుంచి 88వ శివ జయంతి మహోత్సవాలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేటి నుంచి 88వ శివ జయంతి మహోత్సవాలను స్థానిక సుందర నారాయణమూర్తి నగర్ కాలనీలో నిర్వహించడం జరుగుతుందని బ్రహ్మకుమారిస్ భక్త బృందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 9 గంటల నుండి 01 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 9 గంటల వరకు ద్వాదశ జ్యోతిర్లింగముల దివ్య దర్శనము జరిపిఇస్తామన్నారు. వర్తమాన సమయం 1936 సం.లో జ్యోతి స్వరూపుడైన శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మ శరీరంలోకి అవతరించి సత్యగీతాజ్ఞానం, సహజ రాజయోగాన్ని బోధిస్తూ సత్యధర్మ స్థాపన చేస్తున్నారన్నారు. కావున పరమాత్ముని దివ్య సందేశమును అందరికీ తెలియజేయుటకు ప్రియమైన భక్త మహాశయులారా రండి ముందుగా సౌరాష్ట్ర సోమనాథుని దర్శించి శ్రీశైల మల్లిఖార్జున తిలకించి ఉజ్జయిని ప్రణమిల్లీ ఓంకార అమలేశ్వరుడిని దర్శించి పరళ్యలో వైద్యనాథుని గాంచి ఢాకిన్యాలోని భీమశంకరుని వీక్షించి, సేతు బంధు రామేశ్వరునికి నమస్కరించి, ధారుకావన నాగేశ్వరుని అర్చించి, కాశీ విశ్వేశ్వరునకి మోకరిల్లి, నాసికా త్రయంబకేశ్వరుని పూజించి, హిమాలయ కేదారనాధుని గాంచి, చివరగా శిలాలయం ఘృష్టేశ్వరుని దర్శన భాగ్యంతో నిరాకార శివ పరమాత్ముని దివ్య సాక్షాత్కార అనుభూతిని పొందగలరని ఈశ్వరీయ సేవలో బ్రహ్మకుమారీ - కుమారులు ఆకాంక్షించారు. ఉచిత రాజయోగ మెడిటేషన్ కోర్సు 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరుగుతుందన్నారు.

ప్రజారంజక పాలన, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలన, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై అనేకమంది వైసీపీలో చేరుతున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు జిల్లా యాదవ సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మన్యాల కృష్ణ తో పాటు ఆ పార్టీకి చెందిన 125 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సుజాత ఫంక్షన్ హాల్ లో వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మన్యాల కృష్ణకు, పార్టీలోకి వచ్చిన వారికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ జిల్లాలో మంచి నాయకుడిగా గుర్తింపు ఉన్న మన్యాల కృష్ణ తమ పార్టీలో చేరడంతో మరింత బలం చేకూరినట్లు అయిందని అన్నారు. యాదవ కులం మద్దతుతో తమ పార్టీ మరింత పుంజుకున్నట్లు అయిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలను మెచ్చి వైసీపీలోకి వచ్చిన నాయకులకు ఎల్లవేళలా వెన్నుదన్నుగా నిలుస్తామని అన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. యాదవులకు ఎల్లప్పుడూ సహకరిస్తామని చెప్పారు. వైసీపీలో జూనియర్లు, సీనియర్లు ఉండరని, అందరికీ సమాన హక్కులు ఉంటాయని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మన్యాల కృష్ణ ఈరోజు వైసీపీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన సలహాలు సూచనలు పార్టీకి ఎంతో మేలు కలుగుతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషికి అభినందనీయమన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై అనేక మంది ఇతర పార్టీలను వీడి వైసీపీలో చేరుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో ఎంతో మార్పు తీసుకొచ్చిన ఘనత కోలగట్లకే దక్కుతుందన్నారు. చెరువులు, పార్కులు రహదారులు ప్రధాన జంక్షన్లు వంటివి అభివృద్ధి చేస్తూ నగరానికి శోభ చేకూర్చారన్నారు. యాదవులు కూడా రాజకీయంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మన్యాల కృష్ణ మాట్లాడుతూ 46 ఏళ్ల పాటు తెలుగుదేశంలో ఉండి ఎంతో సేవ చేశానని అయినప్పటికీ తమ సామాజిక వర్గానికి ఏ ఉపయోగం కలగలేదన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, కార్పొరేటర్లు ఇసరపు రేవతి దేవి, పొంతపల్లి మాలతి, బొద్దాన అప్పారావు, గదుల సత్యలత, యాదవ సంఘం నాయకులు బమ్మిడి అప్పలస్వామి, గండబోయిన శంకర్, పల్లి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

10న కొండగుంపాంలో జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ఈనెల 10న నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో అండర్ 20 జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పతివాడ లక్ష్మణరావు, వి వెంకటరమణ వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం వారు విలేకరులతో మాట్లాడారు. 2007లోపు జన్మించిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొవచ్చని వెల్లడించారు. క్రీడాకారులు ఒరిజనల్ ఆధార్ కార్డు పట్టుకుని హాజరు కావాలని సూచించారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20, 21 తేదీలలో చిత్తూరు జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు.

అత్యధిక మెజార్టీతో పుష్ప శ్రీ వాణిని గెలిపించుకోవాలి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : మంగళవారము గుమ్మలక్ష్మీపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు.. రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో పుష్ప శ్రీ వాణిగా గెలిపించుకోవాలని, మళ్లీ మన జగన్ మోహన్ రెడ్డి సీఎం చేయాలని గ్రామంలో గల అమ్మవారి గుడి, చర్చ్, శివాలయం మరియు వైఎస్ఆర్ విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి గ్రామంలో ప్రచారం లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రావివలసలో 'గడప గడపకు మనప్రభుత్వం'

విశాలాంధ్ర - చీపురుపల్లి : మండలంలోని రావివలస సచివాలయం గురాణపేట, కొత్తపేట గ్రామంల పరిధిలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి, విజయనగరం జిల్లా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వైస్సార్సీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, రామలింగాపురం సొసైటీ అధ్యక్షులు పనస అప్పారావు, ఎంపీటీసీ ప్రతినిధి కొమ్ము చిరంజీవి వైస్సార్సీపీ పాలనలో సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని ఏ గడపకు వెళ్లిన ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరవేర్చిన హామీలను ఇంటి ఇంటా వివరిస్తూ ప్రజల సమస్యలపై ఆరా తీశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి గారు తమ కుటుంబానికి పెద్ద కొడుకుగా అన్ని అందిస్తున్నారని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కేవలం సీఎం జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలెవ్వరు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గ్రామంలలో తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్వేత, ఈఓపిఆర్డి అన్నపూర్ణ దేవి, వైస్సార్సీపీ నాయకులు పనస వెంకట వినయ్, గవిడి రామకృష్ణ, తాడేలా రమేష్, యలకల రమేష్, సూరిబాబు, పతివాడ అదినారాయణ, సచివాలయం కార్యదర్శి వర్మ, నియోజకవర్గం సోషల్ మీడియా కో- కన్వీనర్ ప్రభాత్ కుమార్, దన్నాన సత్యం, గవర రమేష్, గ్రామ నాయకులు సచివాలయ కన్వీనర్లు, మరియు కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, మండల అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వైస్సార్ క్రాంతి పథం సిబ్బంది, రిస్కో సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ సిబ్బంది మరియు మండలంలో అన్ని ప్రభుత్వ శాఖాలు పాల్గొన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగానికే అధిక ప్రాధాన్యత

ఉపముఖ్యమంత్రి రాజన్న దొర

విశాలాంధ్ర - కురుపాం : ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యా రంగానికే అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులు భవి ష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఏకైక ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు తో కలిసి నూతనంగా నిర్మించిన ఏకలవ్య పాఠశాల భవనాలును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు.. నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ పాఠశాల లకు ధీటుగా అభివృద్ధి చేసి బైజూస్, స్మార్ట్ క్లాస్‌లు, ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ప్రమాణాలు తో విద్యనందిస్తూ మంచి ప్రయోజకులు గా తీర్చి దిద్దా మని అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మారుమూల ప్రాంతాల్లో పాఠశాల భవనాలు ను అభివృద్ధి పరచి ఆదివాసీ పిల్లలు ను విద్యకు మరింత చేరువ చేశామని తెలిపారు. విద్యార్థుల మరణాలు సంభవించకుండా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. మునుపెన్నడూ ఏ ప్రభుత్వం కూడా ఖర్చు చేయాలని మొత్తం పౌష్టికాహారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెచ్చించారని అన్నారు. ప్రతి పక్షాలు విమర్శలు సర్వసాధారణం అయిపోయిందని సౌకర్యాలు, రుచికరమైన భోజనం తింటున్న విద్యార్థులుకు, తల్లి తండ్రుల కు తెలిస్తే చాలు అని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్సి శ్రీనివాస్, ఈఈ శాంతేశ్వరరావు, డిఇ సింహాచలం, ఏఈఈ శ్యామ్ సుందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ జి.సుజాత, సర్పంచ్ జి.సుజాత ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపీటీసీ సభ్యులు స్వామి, బంగారు నాయుడు, సంతోషి, నాయకులు శెట్టి నాగేశ్వరరావు, అంధవరపు కోటేశ్వరరావు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కెవి సురేష్ కుమార్, మండల కన్వీనర్ గౌరీశంకర్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిసార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ 100 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో సీబిల్లి పెద్దవలస గిరిజన గ్రామంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం చేసారు. కార్యక్రమంలో సీబిల్లి పెద్దవలస పంచాయితీల నుండి 100 కుటుంబాలు గుల్ల వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు సమక్షంలో గౌరవ శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి మాజీ సర్పంచ్ తీళ్ళ కిరణ్ తదితరులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువత వచ్చి పూలవర్షం కురిపించి, హారతులతో ఘనస్వాగతం పలికారు. యువత మాట్లాడుతూ, ప్రస్తుత గిరిజన శాఖా మాత్యులు రాజన్నదొర అధికారంలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవటం లేదని, గిరిజన బిడ్డని అని చెప్పి రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానని, చెప్పి నేటికీ కార్యరూపం దాల్చకుండ మా గిరిజనులను మోసం చేస్తున్నారని తెలిపారు. కరెంట్ బిల్లులు, గ్యాస్ రెట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగి పోయాయని రోజు కూలీ చేసుకొనే మాకు ఎలా బ్రతకాలో తెలియటం లేదని చెప్పుకున్నారు. కొంతమంది గిరిజన మహిళలు, వృద్ధులు వచ్చి మాకు అమ్మవడి రాలేదని, పింఛన్లు లేవని, గర్భిణీ స్త్రీలకు వైటిసి ద్వారా మెరుగైన వైద్యం, పౌష్టిక ఆహారం అందించి తల్లి,బిడ్డలను క్షేమంగా ఇంటికి పంపించేవారని టీడీపీ ప్రభుత్వంలో చాలా పథకాలు గిరిగోరు ముద్దలు, సంక్రాంతి కానుకలు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీతో వాహనాలు, వడ్డీలేని రుణాలు మొదలగునవి ఇచ్చేవారని ఇప్పుడు అలాంటివి ఏమీ రావటం లేదని వారు తెలిపారు. పోలిట్ బ్యూరో సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో వుంటాయని, లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలకు చంద్ర బాబు నాయుడు అందించబోయే సూపర్ సిక్స్ పతకాలను ప్రజలకు వివరిస్తూ,ఈ ఐదేళ్ళ జగన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో జరిగిన అరాచకాలను,ఆకృత్యాలకు సవివిరంగా వివరించడం జరిగినది. గత తెలుగు దేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ప్రజలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందించిన దాదాపు 86 పథకాలను ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు లేకుండా,చేసి ప్రజలను అన్యాయం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపవలసిన అవసరం ఎ0తైనా ఉ0దని ఈ సందర్భంగా ఆమె చెప్పడం జరిగినది.తెలుగు దేశం పార్టీ అందించిన రైతులకు పూర్తి స్థాయి సబ్సిడీపై అందించి వ్యవసాయ పరికరాలు కానివ్వండి, చనిపోయిన కుటుంబాలకు చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అందించిన చంద్రన్న భరోసా 2,00,000 రూపాయలు, మరియు 5,00,000 రూపాయలు ఈ ప్రభుత్వ హయాంలో తొలగించి రాష్ట్ర ప్రజలను అన్యాయం చేసిన ముఖ్య మంత్రి ఈ జగన్ రెడ్డి అని ఈ సందర్భంగా ఆమె విమర్శించడం జరిగినది. ఒక్క అవకాశం ఇచ్చి, పార్టీల అతీతంగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి,నాకు అత్యధిక మెజారిటీ అందించవలసినదిగా సీబిల్లి పెద్దవలస గ్రామం ప్రజలను కోరడం జరిగింది.ఈ రోజు శ్రీ మతి గుమ్మడి సంధ్యారాణి మన సాలూరు నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ది గా మనముందుకు వచ్చారు.ఆమెను మన ఆడ పిల్లగా ఆదరించి, ఆశీర్వదించి భారీ మెజారిటీ అందిస్తామని గ్రామ ప్రజలు హామీ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో 21 పంచాయతీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన సాలూరు సమన్వయ కర్త గేదెల రిషి వర్దన్ నాయకులు వేమల చిన్నారావు, లక్ష్మణారావు, డాక్టర్ పి.మల్లేశ్వరరావు, బుడిసెట్ట గౌరీ శంకర్ రావు, బొంగు వాసుదేవరావు, మింది సింహాచలం, గొంగాడా భూషణ్ రావు చింతల తవిట్ నాయుడు దాకెటి గౌరీ నాయుడు, సుగ్గు శ్రీనివాస రావు, డాకేటి సత్యన్నారాయణ, పెంట సత్యం అల్లు నారాయణ రావు, వెన్నల జగన్నాధం, రౌతు రామారావు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందజేత

విశాలాంధ్ర - సీతంపేట : జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ క్రీడాకారులకు ఐటిడిఎ పీవో కల్పనకుమారి క్రీడా పరికరాలను మంగళవారం అందజేశారు. హాకీ, వాలీబాల్, ఆర్చరీ క్రీడాకారులు మొత్తం 20 మంది క్రీడాకారులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ క్రీడాపరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. క్రీడా పరికరాలను గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో భద్రపరిచి క్రీడాకారులకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని స్పోర్ట్స్ ఇంచార్జ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న తపనతో నిరంతరం శ్రమించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న తపనతో నిరంతరం శ్రమించడం ద్వారానే విజయ సోపానాలు చేరుకోవచ్చని ప్రముఖ రచయిత, మనస్తత్వ వేత్త యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. మంగళవారం ఆనందగజపతి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ విద్యా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి రూపొందించి నిర్వహించిన ఈ సదస్సులో యండమూరి వీరేంద్రనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పదో తరగతి పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం అవ్వాలో సోదాహరణగా వివరించారు. జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి, పోటీ పరీక్షలను తట్టుకొని విజేతగా నిలవడానికి తనదైన శైలిలో అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్న సమయంలో ఇటువంటి కార్యక్రమాలు రూపొం దించిన డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ జీవిత విజయాలకు సోపానాలని అన్నారు. జీవితంలో 10వ తరగతి అత్యంత ప్రధానమైనదని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు పదవ తరగతి మార్కులే ప్రామాణికమని అన్నారు. అధిక మార్కులు సాధించడానికి చేయాల్సిన చిన్నచిన్న సలహాలను సూచనలను చేశారు. తల్లిదండ్రుల ఆశయాలను ఆకాంక్షలను అనుగుణంగా బాగా చదువుకుని జీవితంలో పైకి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, విద్యా కమిటీ సభ్యులు బాలి పద్మావతి, తాళ్లపూడి సంతోషి కుమారి, తొగురోతు సంధ్యారాణి, ఎంఈఓ లు రాజు, సత్యవతి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాన్ని విజయవంతం చేయండి

అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పుణ్యగిరిలో మహాశివరాత్రికి శ్రీఉమాకోటి లింగేశ్వర స్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. ఎస్.కోట లోని తహాశీల్దార్ కార్యాలయంలో మహాశివరాత్రి జాతరపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి ఫోన్ ద్వారా మాట్లాడుతూ ప్రస్తుతం మండల పరిధిలో పనిచేస్తున్న అధికారులందరూ కొత్తగా వచ్చినందున పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి కృష్ణ సూచనలను పాటిస్తూ విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ట్రస్టు బోర్డు చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ శివరాత్రి జాతరకు 60వేల మంది భక్తులు పుణ్యగిరి క్షేత్రం దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున 200మంది పోలీసులను బందోబస్తు విధులకు నియమించాలని సూచించారు. ఇక హాజరయ్యే భక్తులకు సరిపడా ప్రసాదాలు తయారు చేయిస్తున్నామని, మంచినీరు, మజ్జిగ వంటి ఏర్పాట్లతో పాటు బట్టలు మార్చుకునే తాత్కాలిక షెడ్స్, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఇక పుణ్యగిరి రహదారిలో ట్రాఫిక్ జాం వంటివి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఉచిత వైద్య శిబిరాలు వంటి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ధర్మవరంలోని శ్రీ సన్యాసేశ్వర స్వామి ఆలయం వద్ద తీసుకున్న భద్రతా ఏర్పాట్లు, వసతులను దేవాదాయ శాఖ ఈఓ బి. శ్రీనివాసరావు వివరించారు. ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ ఎస్.కోట పుణ్యగిరి, ధర్మవరం సన్యాసేశ్వర స్వామి ఆలయాలకు వచ్చే భక్తులకు సరిపడా ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఈ సమీక్ష సమావేశంలో ఏఎస్పీ ఎస్.కోట తహాశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, పుణ్యగిరి ఈఓ నాగేంద్ర, ఫైర్ ఆఫీసర్ మదీనా, ఎస్.ఐ సీహెచ్.గంగరాజు, కొట్టాం పీహెచ్సీ డాక్టర్ జె.హారిక, పుణ్యగిరి ట్రస్టు బోర్డు డైరెక్టర్లు సత్యసాయి, జి.శ్రీను, పాల రాము, ఎస్.కోట, ధర్మవరం ఈవోలు పాల్గొన్నారు.

జనసేన మాధవ్‌కు ఓటేస్తే అమెరికా వెళ్ళిపోతుంది

నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు

విశాలాంధ్ర - పూసపాటిరేగ : జనసేన మాధవ్ కి ఓటు వేస్తే నియోజకవర్గం వదిలేసి అమెరికా వెళ్ళి పోతుందని పొరపాటున జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ గెలిపించు కోకపోతే ఈ సంక్షేమ పథకాలు అన్నీ పోయి ప్రజలు ఎంతో నష్టపోతారని నెల్లిమర్ల నియోజక వర్గం ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు అన్నారు. సోమవారం పూసపాటి రేగ మండల కార్యాలయంలో జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు 14 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ఏమీ చేయలేదని 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మీ ఖాతాల్లో ఎంతెంత జమయిందో చూసుకొని ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు పొరపాటున చంద్రబాబు నాయుడు జనసేన అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు మొత్తం ఆగిపోతాయని దేశంలో ఎక్కడా లేనివిధంగా జగన్మోహన్ రెడ్డి ఒక్కడే ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరికి తీసుకు వచ్చాడని ఆయన కొనియాడారు ఈ మధ్యకాలంలో వస్తున్న జనసేన పార్టీ వాళ్ళు బకెట్లు పంచి, డబ్బులు ఆశ చూపి మిమ్మల్ని మోసం చేసి ఓట్లు వేయించుకుందామని శత ప్రయత్నాలు చేస్తున్నారని వాళ్ళు ఇచ్చినవి తీసుకొని మంచిగా పరిపాలన చేస్తున్న జగన్ కి ఓటు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఆర్ఓ, మండల పార్టీ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు ఎంపీపీ మహంతి కళ్యాణి, వైస్ ఎంపీపీ అల్లాడి సత్యనారాయణ, చంటి రాజు, వైసీపీ పార్టీ నాయకులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జన, పుప్పాల లక్ష్మి నారాయణ, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞాపకార్థం కళ్యాణ మండపం నిర్మించడం శుభ పరిణామం : మంత్రి బొత్స

విశాలాంధ్ర - రామభద్రపురం : రామభద్రపురం మాజీ మండల అధ్యక్షులు ఆప్పి కొండ శ్రీరాములు నాయుడు, మరియు సత్యం నాయుడు జ్ఞాపకార్థం కళ్యాణ మండపం గ్రామంలో నిర్మించడం మంచి శుభ పరిణామం అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళ వారం కొట్టక్కి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఏఎస్ఎన్ కళ్యాణ మండపంను రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి వీడికి రాజన్న దొర ఎమ్మెల్యే వెంకట చిన అప్పలనాయుడులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరామ నాయుడు చాలా మంచి వ్యక్తి అని కరోనాలో అకాల మరణం చెందడం మండలానికి తీరని లోటు అని అన్నారు. అలాంటి మంచి నాయకుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. నాయుడుగారి ఆశయాలను ఆయన కుమార్తె నిర్మల కొనసాగించాలని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతూ నాయుడు గారు పార్టీలు కచ్చితంగా పనిచేసేవారిని ఆయన పేరుతో కళ్యాణ మండపం నిర్మించి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ఆయనతో నాకు కూడా చాలా సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా గ్రామస్తులకు అభివృద్ధి చేసుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మండల అధ్యక్షులు లక్ష్మణరావు, జడ్పిటిసి ఏ సరస్వతి, వైసిపి నాయకురాలు సామంతుల నిర్మల మంత్రి తనయుడు డాక్టర్ బొత్స సందీప్ పలువురు వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీఓఏలకు మూడురోజుల శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండల సమైక్య పరిధిలో ఆహారం, పోషణ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వివోఏలకు మూడు రోజుల పాటు ఎస్.కోట మండల సమైక్య నందు (5,6,7 మార్చి 2024) శిక్ష ణా కార్యక్రమం ఏరియా కోఆర్డినేటర్ ఎన్.ఆదియ్య ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమములో భాగంగా సామాజిక ప్రవర్తనలో మార్పు, ఆహారము, పోషణ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం కార్యక్రమాల ఆవశ్యకత ముఖ్యాంశాలు చేయవలసిన కార్యక్రమాలపై కేంద్ర ప్రభుత్వం సూచనలను పాటించాలని హితవుపలికారు. బాలికలు, మహిళలకు రక్తహీనత లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ విభాగాలలో కలిసి పనిచేయడం వంటి కార్యక్రమాలపై మాస్టర్ ట్రైనీలు ఏ. వెంకటరమణ, ఏపిఎం ఎస్.అరుణ, ఏపిఎంలు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు సీహెచ్.సత్యవతి, ఎస్.వి.ఈ.పి ఏపీఎం ఆర్.అనురాధ, సీసీలు కె.ఎస్.మూర్తి, బి. అప్పలనాయుడు, వై.ఎర్రి నాయుడు, జి. రామన్న, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మోటారు సైకిళ్ళకు సైలెన్సర్లను మార్చితే చర్యలు తప్పవు

ట్రాఫిక్ డిఎస్పీ డి.విశ్వనాథ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ ఆదేశాలతో మంగళవారం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా మోటారు సైకిళకు సైలన్సర్లను పెట్టి శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనాలను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ డిఎస్పీ శ్రీ డి.విశ్వనాథ్ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ సిఐ రంగనాధం, ట్రాఫిక్ ఎస్ఐలు లోవరాజు, శంబంగి రవి, ఎ.ఎం.రాజు, త్రినాథ రావు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి విజయ నగరం పట్టణంలోని ఆర్టీసి కాంప్లెక్స్, కోట జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, దాసన్నపేట, గంట స్తంభం వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. మోటారు సైకిళ్ల పై ట్రిపుల్ రైడింగ్ చేసిన వారిపైన, మోటారు సైకిళ్లకు నిబంధ నలకు విరుద్ధంగా సైలెన్స్ ర్లను అమర్చి, శబ్ద కాలు ష్యం సృష్టి స్తున్న వాహనాలను సీజ్ చేసి, ట్రాఫిక్ పోలీసు స్టే షన్ కు తరలించి, మెకానిక్స్ సహకారంతో సైలెన్స్ ర్లను తొలగించి, ఈ చలానాలు విధించారని తెలిపారు.

ఈనెల 7న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు పర్యటన

విశాలాంధ్ర - సీతంపేట : ఈనెల 7వ తేదీ నా రాష్ట్ర ఎస్టి కమిటీ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలంలో ఉదయం తాసిల్దార్ కార్యాలయంలో గిరిజన సంఘాల నాయకులతో వారి సమస్యలపై సమీక్షించడం జరుగు తుందని, అనంతరం ఆరోజు మధ్యాహ్నం స్థానిక సీతంపేట ఏరియా ఆసుపత్రి మరియు బాలికల వసతి గృహాలను పర్యవేక్షించడం అక్కడ సమస్యలను తెలుసుకోవడం జరుగు తుందని గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొరై పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మధ్యాహ్నం నుండి ఐటీడీఏ సెక్టోరికల్ ఆఫీసర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఉపాధి హామీ పనులు వద్ద సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర - కురుపాం : ఉపాధి హామీ పని వద్ద వేతనదారులుకు త్రాగునీరు, టెంట్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు అధికారులకు కోరారు. మంగళవారం మండలంలో వలసబల్లేరు పంచాయతీలో గల వలసగూడ గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి పని వద్దకు వెళ్లి వేతన దారులతో కలిసి నిరసన తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేసి కూలీలను ఆదుకోవాలంటే కేరళ రాష్ట్రంలో తరహాలో 600 రూపాయలు రోజు కూలి చెల్లించి ఉపాధి హామీని పగడ్బందీగా అమలు చేయాలని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా గిట్టుబాటు రేటు లేక కూలీలు పనులు కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్న పరిస్థితి ఏర్పడిందని పని వద్ద మంచినీరు, మజ్జిగ, టెంటులు వేసి పారలు, గుణపాలు, మెడికలు కిట్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి మేట్లకు, వేతనదారులకు ఇవ్వవలసిన వేసవి అలవెన్సులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బి .శివాజీరావు బి.తుంబు, బిడ్డిక తేజారావు, ఆరిక మణిభూషణ వేతన దారులు పాల్గొన్నారు.

నూరు శాతం సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ

- పార్టీని వీడిన వారు తిరిగొస్తే సముచిత గౌరవం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : దేశ చరిత్రలో ప్రజలకు నూటికి నూరుశాతం అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం.. మన జగనన్న ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో కొంత మంది నాయకులు అనేక అపోహలతో పార్టీని వీడారన్నారు. ఈ పార్టీ ఎప్పుడు వ్యక్తులతో రాజకీయం చేయలేదని, కేవలం అర్హులకు సమన్యాయ విధానంతోనే పార్టీ ముందుకు నడుస్తోందని తెలిపారు. ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు న్యాయం జరుగు తుందని, కార్యకర్తలు ఎటువంటి అధైర్య పడ వద్దని హితవుపలికారు. పార్టీని వీడిన వారు తిరిగి వస్తే మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తామని చెప్పారు. కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడు బాబు మాట్లాడుతూ వస్తున్న సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యేగా కడుబండితో పాటు రాష్ట్రంలో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి జెండా ఎగురవేయడం ఖాయమని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. ఈ సోమవారం కొంతమంది పార్టీని వీడటం దురదృష్టకరమని.. వారికి చెప్పేది ఒక్కటేనని మీరంతా తిరిగి ఈ పార్టీకి వచ్చినా మీ స్థానం మీకు ఉంటుందని ప్రకటించారు. అందుకు మీరు అపోహలు వీడాలని సూచించారు. ఇక ప్రతి ఇంటికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా సంక్షేమ పథకాలు అందిస్తూ గొప్ప పరిపాలన అందిస్తున్నారని, ఇందుకు తిరుగులేని సాక్ష్యమే కేంద్రప్రభుత్వం ప్రకటించిన అవార్డులే నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ఇక ప్రతిపక్షాల ప్రలోభాలకు ఏ ఒక్కరూ లోను కావద్దని కోరారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలతో రాష్ట్ర ముఖ్య మంత్రి జగనన్న దేశంలోనే పేరు సాధిస్తుంటే చూడలేని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, దుష్ప్రచారం మానుకోవాలన్నారు. ప్రతి వైఎస్సార్ పార్టీ కార్యకర్త ప్రతిపక్ష పార్టీల ఆరోపణలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రానున్న ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీని వీడిన ఎస్.కోట మండల ముఖ్య నేతలు మంత్రి బొత్స సత్యనారాయణ మద్దతుతోనే ఈ స్థాయికి చేరుకున్నారని, మంత్రితో వారి కుటుంబానికి 30 ఏళ్లుగా సాన్నిహిత్యం ఉందని..మరి మంత్రి బొత్స భార్య ఝాన్సీలక్ష్మి విశాఖ పార్లమెంటు నుండి ఎంపీగా బరిలో ఉన్నారని, వారికి నేరుగా సాయం చేయాల్సిన అవసరం ఉన్న ఈ సమయంలో మీరు పార్టీని వీడటం భావ్యమా ఆలోచించాలని హితవుపలికారు. మళ్లీ మీరు పార్టీలోకి వస్తే సముచిత గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. వేపాడ జెడ్పిటీసీ సేనాపతి అప్పారావు, కొత్తవలస ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జామి, ఎస్.కోట, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, మోపాడ కుమార్, జగ్గుబాబు, గుమ్మడి సత్యనారాయణ, బొంతల వెంకటరావు, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సీనియర్ నాయకులు గొరపల్లి శివ, బుగత వెంకటేశ్వరరావు, మేలాస్ట్రి అప్పారావు తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడుబండి భూ కబ్జా కోరు అని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా మించిపోయింది లేదని.. పార్టీని వీడిన వారు తిరిగి వస్తే మరింత గౌరవం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీగా రఘురాజుకి, అతని భార్యకు వైస్ ఎంపీపీగా ఉన్నత పదవులు ఇచ్చి గౌరవం ఇచ్చిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కడుబండికి, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రకటించారు. విలేకరుల సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా జోరుగా గ్రావెల్ తవ్వకాలు.....!

విశాలాంధ్ర - బొబ్బిలి : మండలం కృష్ణాపురం గ్రామం బారికి కొమ్ము చెరువులో మంగళ వారం జెసిబితో తవ్వి ట్రాక్టర్ లతో గ్రావెల్ తరలించి పోతున్నారు. కంకర తవ్వకాలు పై కొంతమంది ఉపాధి కూలీలు అక్రమ తవ్వకాలు చేస్తున్న వ్యక్తులను ప్రశ్నిస్తే నచ్చిన వారికి చెప్పుకోండి అని సమాధానం చెప్పినట్లు కొంతమంది ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రావిల్ త్రవ్వకాలు చేస్తే సంబంధిత భూగర్భ గనుల శాఖ అధికారులు నుండి అనుమతులు తెచ్చుకొని అనుమతి పత్రాలను సంబంధిత తాసిల్దార్ కు అందజేయాలి కానీ కొంతమంది స్థానిక రాజకీయ నాయకులు ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రభుత్వ చెరువుల్లో కంకర్ ను తరలించక పోతున్నారు. ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయలు ఆదాయానికి గండి కొడుతున్నారు. గ్రావిల్ అక్రమ రవాణాపై స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తికి సమాచారం అందజేయగా వీఆర్వో నాగరత్నం కు సమాచారం తెలియజేసి అక్రమ గ్రావెల్ తవ్వకాలు పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు ఆస్పత్రి సూపరిడెంట్ అధికారి డాక్టర్ గేదెల శశిభూషణరావు ను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపర్ డెండెంట్ డాక్టర్ గేదెల శశిభూషణరావు అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి పెద్ద ఎత్తున వైద్య సిబ్బంది నియామకం చేశారని రోగులకు అవసరమైన మందులను కొనుగోలు చేస్తుందని అన్నారు.

నిందితుడికి 2 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.100 జరిమానా

విశాలాంధ్ర - తెర్లాం : మండలం లో నెమలాం గ్రామం కు చెందిన ఆడ పిల్ల మిస్సింగ్ ఒక కేసులో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 13-03-2021 దినం న తన కుమార్తె ఇంటినుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపి అదే గ్రామం కు చెందిన జీ.ఈశ్వరావు అనే వ్యక్తి తీసుకెళ్లినట్లు నిర్ధారించి పిఓసిజేఓ కోర్టు విజెడ్ఎం 2 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1000రూ. ఫైన్ విధించినట్లు తెర్లాం ఎస్ఐ ఆర్.రమేష్ నాయుడు తన పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకర్లతో తెలిపారు.

పలు గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర - పార్వతీపురం : మండలంలోని సంఘందోర వలస, బుదువాడ, టేకు లోవ, బిత్తటొంకి గిరిజన గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయ్ చంద్రకార్యక్రమం గూర్చి, కొత్తగా అమలు చేయనున్న అరు రకాల హామీల గూర్చి వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు టీడీపి జనసేన జెండాలు కట్టి డప్పులు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ విజయ చంద్రకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శులు బోను దేవీచంద్ర మౌళి, గొరజాన చంద్రమౌళి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ప్రజలందరూ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎస్ఐ రామగణేష్ వెల్లడించారు. నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్ నుంచి జరజాపుపేట వరకూ మంగళవారం ఉదయం కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాష్ట్రంలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించినట్లు చెప్పారు. అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను ఎస్ఐ కోరారు.

అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించిన నాయకులు

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి మరియు గరివిడి మండల ఎస్సీ సెల్ నాయకులు సుమారు 60 మంది. విజయవాడలో నిర్మించిన.భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భారీ విగ్రహం ను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా చీపురుపల్లి మరియు గరివిడి మండలాల దళిత నాయకులు నిర్మించిన భారీ విగ్రహం నందు జై భీమ్ అంటూ నినాదాలు చేసి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఎస్సీ దళిత నాయకులు అందరూ రుణపడి ఉంటామని అలానే 2024లో జరిగే ఎన్నికల్లో మేము మీ వెంటే.ఉంటామని సిద్ధ. సిద్ధం సిద్ధం అని హెూరెత్తించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మంగళగిరి శ్రీనివాసరావు.ఎంపీటీసీ దాలయ్య. బోస్. రౌతు కనకరాజు. సిమ్మాలా అప్పన్న దీనుపల్లి రాము. రౌతు శివ కాంతారావు రామకృష్ణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాష్ట్ర మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ.జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఎంపీ బెల్లాన చంద్రశేఖర. రెండు మండలాల వైయస్సార్ నాయకులు. జడ్పిటిసి వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు ఎంపీపీ ఇప్పిలి అనంతు జడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు. గరివిడి ఎంపీపీ మీసాల విశ్వేశ్వరరావు ప్రోత్సాహంతో ఈ అంబేద్కర్ విగ్రహ సందర్శానికి ఎంతగానో ప్రోత్సహించిన నాయకులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నారు ఇంత పెద్ద ఎత్తున ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని చూసి జన్మ ధరించిందని చీపురుపల్లి మరియు గరివిడి .ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ సెల్ దళిత నాయకులకు మరియు కార్యకర్తలకు మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

ఏం జరిగినా.. ఆయన నోరు మెదపరు..!

ముఖ్యనేతలు పార్టీని వీడినా నో టెన్షన్
జగన్ పాలనపైనా, ప్రజలాదరణపైనే నమ్మకం
ఇదీ ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి ధీమా



విశాలాంధ్ర - జామి : తన కోటలో నిప్పు పెడుతున్నారనేది ఆయనకు తెలసుకు కానీ నోరు మెదపరు.. తనపైనే బాణాలు ఎక్కుపెట్టారనే తెలుసు.. నోటెన్షన్.. చివరకు తనకు టిక్కెట్ రాకుండా చేయాలని ఎన్ని ప్రయ్నతాలు చేసినా ఆయన మాత్రం చిరునవ్వుతోనే సమాధానం ఇస్తున్నారు. ఆయనే ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు. వాస్తవానికి గతెన్నికలలో ఆయనకు ఈనియోజకవర్గం కొత్త. ఎవరు ఏమిటో..? ఎవరు పార్టీకి కష్టపడి పనిచేస్తారో గుర్తించే సమయం కూడా లేదు. గమ అధినేత జగన్‌ను మాత్రమే నమ్ముకున్నారు. ఊహించని విధంగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం ఆయన ఈనియోజకవర్గ ప్రజలకు అందుబాటులోనే ఉంటూ ప్రజల రుణాన్ని తీర్చుకుంటున్నారు. పాలనా సౌలభ్యం కోసం నియోజకవర్గంలోని కొత్తవలసలో ఇళ్ళు కట్టుకుని స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు తాను కూడా స్థానికుడినే అనే నమ్మకం అందరిలో కల్పించారు. కానీ ఇంట్లో వారే తిరగబడితే ఎవరు మాత్రం తట్టుకోగలరు. కానీ ఇక్కడ కడుబండి మాత్రం ఎన్నికష్టాలు వచ్చినా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు వెళ్ళేలా దృష్టి సారించారు. ఈసమయంలోనే ఆయనకు ఇందుకూరి రఘురాజు రూపంలోనూ, నెక్కలి నాయుడుబాబు రూపంలోనూ ఇబ్బందులు ఎదురయ్యారు. కానీ కడుబండి మాత్రం వారితో సన్నిహితంగానే మెలిగారు. తాను నిమిత్త మాత్రున్ని అని అంతా అధిష్టానం చూసుకుంటుందని భోధించారు. ఆయన అన్నట్లుగానే అసమ్మతి వాదులుగా ముద్రపడిన వారిని నేరుగా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పిలిపించి మందలించారు. కడుబండిని గెలిపించాలని సూచించారు. అనంతరం నెక్కలినాయుడుబాబు కాస్తా వెనక్కి తగ్గినా రఘురాజుమాత్రం పౌరుషంతో కడుబండిపై అసంతృప్తితోనే ఉన్నారు. ఈనేపథ్యంలో రఘురాజు సతీమణి సుధారాజుతోపాటు ఆయన అనుచరులు టీడీపీలో చేరుతారనే పుకార్లు వచ్చినా కడబుండి మాత్రం కనీసం టెన్షన్ పడలేదు. చివరకు అనుకున్నట్లుగానే రఘురాజు వర్గీయులు టీడీపీ కండువాలను కప్పుకున్నారు. అయినా కడుబండి మాత్రం చలించడం లేదు. ఎప్పటిలాగే ప్రజలలో తిరుగుతూ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహస్తున్నారు. ఆయన చిరునవ్వు చూసిన వైసీపీ కార్యకర్తలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంతలా జరుగుతున్నా ఆయనలో టెన్షన్ లేకపోవడం విచిత్రంగా చెప్పుకుంటున్నారు. ఇదే విషయాన్ని ఆయనను అడిగితే ప్రజలు రాష్ట్రంలో అన్ని పాలనలను చూసారు. ఇప్పుడు జగన్ పాలన చూసారు. ప్రజలలో ఆదరణ ఉంది. జగన్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అందుకే తాను భారీ మెజారిటీతో గెలిచి చూపిస్తా అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.. అదికూడా చిరునవ్వుతో...!